క్లుప్తంగా

విజయ గణపతికి ప్రత్యేక పూజలు


విజయగణపతికి పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

విజయనగరం రూరల్: ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం రామనారాయణంలో విజయగణపతికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హస్తా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకుడు చాణక్య ఆధ్వర్యంలో స్వామి వారికి స్నపనం, పంచామృతభిషేకాలు చేపట్టారు. కార్యక్రమంలో ఎన్‌సీఎస్ ట్రస్టీలు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

పన్ను రాయితీ వినియోగించుకోవాలి

నెల్లిమర్ల: ప్రభుత్వం అందిస్తున్న ఆస్తి పన్ను రాయితీని నగర పంచాయతీ ప్రజలు వినియోగించుకోవాలని కమిషనర్ పి. బాలాజీ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు ఏప్రిల్ 30వ తేదీలోగా ఏక మొత్తంగా చెల్లిస్తే ఐదు శాతం రాయితీ ఇస్తామని పేర్కొన్నారు. ఇంటి, స్థలాల యజయానులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

రన్ ఫర్ జీసస్‌కు రంగం సిద్ధం

విజయనగరం టౌన్: క్రైస్తవ ఔన్నత్యాన్ని భక్తులందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో రన్ ఫర్ జీసెస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సిమ్స్ బాప్టిస్ట్ చర్చి సంఘమిత్ర ఆర్‌ఎస్.జాన్ తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక చర్చి ఆవరణలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని వాక్ విత్ జీసస్, రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం ఉదయం 6 గంటల నుంచి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో క్రైస్తవ సోదరులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం


బీజేపీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

నెల్లిమర్ల: నియోజకవర్గ కేంద్రమైన నెల్లిమర్లలో బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించాయి. నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూర్లె శ్రీధర్ ఆధ్వర్యంలో పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రధాన రహదారిలో నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు నడిసేన ప్రసాద్, నారాయణమూర్తి, సూర్యనారాయణ, వాసు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూ


ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న అధికారులు

విజయనగరం ఫోర్ట్: విజయనగరం డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి సంబంధించి స్థానిక రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ సాధికారత అధికారి బి. శాంతకుమారి, అదనపు వైద్యారోగ్యశాఖ అధికారి ఎన్. సూర్యనారాయణ, ఆర్డీఓ సూర్యకళ అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. 31 పోస్టులకు గాను 94 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. 4 అంగన్‌వాడీ, 19 హెల్పర్, 8 మిని అంగన్‌వాడీ కార్యకర్త పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు చెప్పారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

విజయనగరం రూరల్:

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో భాగంగా ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 90 రోజుల పాటు ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి నీలం గోవిందరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2019 నుంచి 2022 మధ్య పదో తరగతి ఉత్తీర్ణులై, 18 నుంచి 28 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న నిరుద్యోగ యువకులకు రిఫ్రిజిరేటర్, ఎయిర్ కండీషనింగ్, వాషింగ్‌మిషన్‌ల నిర్వహణపై ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. మల్టీనేషనల్ కంపెనీ డైకిన్‌లో ఉద్యోగ అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. కొండకరకాం గ్రామం వద్ద ఉన్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం సమీపం, గిరిజన భవన్‌లోని గిరిజన నైపుణ్య కేంద్రంలో శిక్షణ తరగతులు సాగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగులు వారి వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు సెల్: 90520 57825, 8099 61303 నంబర్లను సంప్రదించాలని కోరారు.

‘ఫ్యామిలీ ఫిజీషియన్’ పేదలకు వరం

● ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి


భోగాపురం: రాజాపులోవలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి

భోగాపురం: ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం పేదలకు వరం లాంటిదని ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి అన్నారు. మండలంలోని రాజాపులోవలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సర్పంచ్ కిలారి స్వప్న అధ్వర్యంలో గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, గతంలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, గర్భిణులు, బాలింతలు, చెకప్ కోసం ప్రతి నెలా పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇకపై ఆ అవసరం ఉండదని తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది ఇళ్ల వద్దకే వచ్చి సేవలందిస్తారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి తిరుపతిస్వామి, కిలారి వెంకటరమణ, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు

డెంకాడ: ఫ్యామిలీ ఫిజీషియన్ (ఫ్యామిలీ డాక్టర్) కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు అన్నారు. మండలంలోని డెంకాడ, మోపాడ పీహెచ్‌సీల పరిధిలోని పెదతాడివాడ, చింతలవలస గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, దీర్ఘకాలిక రోగులకు రెగ్యులర్ చెకప్‌లు చేస్తారన్నారు. 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఇస్తారని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, సర్పంచ్ ఎరకమ్మ, ఎంపీటీసీ సభ్యుడు పొంతపల్లి జగన్నాథం, ఎంపీడీఓ స్వరూపారాణి, డెంకాడ, మోపాడ పీహెచ్‌సీ డాక్టర్లు పావని, భవాని, పీవీవీ యోగితాబాల, సీహెచ్‌ఓ యేసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్యం..

నెల్లిమర్ల: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ‘ఫ్యామిలీ డాక్టర్’ పథకంతో ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దకే వైద్యం అందుతుందని ఎంపీపీ అంబళ్ల సుధారాణి అన్నారు. మండలంలోని కొండగుంపాం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ వాహనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వ్యవసాయం, విద్యతో పాటు వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములనాయుడు, ఎంపీడీఓ జి. గిరిబాల, సర్పంచ్ పతివాడ అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.


డెంకాడ: ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవల వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ వాసుదేవరావు


నెల్లిమర్ల: ఫ్యామిలీ డాక్టర్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సుధారాణి


పూసపాటిరేగ: కోనాడలో ఫ్యామిలీ డాక్టర్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కల్యాణి, తదితరులు

వైద్యసేవలు అందించడమే ధ్యేయం

పూసపాటిరేగ : ఇంటింటికీ వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మహంతి కల్యాణి అన్నారు. మండలంలోని కోనాడ, కందివలస గ్రామాలలో ఫ్యామిలీ డాక్టర్ వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తీ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, ప్రజాప్రతినిధులు మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్ధనరావు, పుప్పాల లక్ష్మీనారాయణ, దాడిశెట్టి త్రినాథరావు, ఎన్. సత్యనారాయణరాజు, బొడ్డు ఎల్లాజీ, దాడిశెట్టి గోవింద, డి. లక్ష్మణరెడ్డి, దేశెట్టి గణేష్, చాపల సత్తిబాబు, శాంతాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలన..


లబ్ధిదారులతో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

● డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలన సాగుతోందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 20వ డివిజన్ శాంతి నగర్‌లోని అరుంధతీనగర్‌లో గురువారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోలగట్లకు స్థానికులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం డిప్యూటీ స్పీకర్, తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ, ఓవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్నిరంగాల్లోనూ అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. అందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల ముంగిటకు ధైర్యంగా వెళ్తున్నామన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ, నగరంలో అభివృద్ధి శరవేగంగా సాగుతోందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేవతీదేవి, వైఎస్సార్‌సీపీ డివిజన్ అధ్యక్షులు పచ్చిగుళ్ల కృష్ణమూర్తి, కాళ్ల సూరిబాబు, మహిళా అధ్యక్షురాలు గుండు విమల, గుండు శ్రీను, యువజన అధ్యక్షుడు సుధీర్ పాల్గొన్నారు.

గురుకులాల్లో సకల సౌకర్యాలు


ఉపాధ్యాయినులతో మాట్లాడుతున్న కార్యదర్శి పావనమూర్తి

● ఏపీ సాంఘిక సంక్షేమ విద్యాలయాల కార్యదర్శి పావనమూర్తి

నెల్లిమర్ల:

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం సమకూరుస్తోందని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ విద్యాలయాల శాఖ కార్యదర్శి ఆర్. పావనమూర్తి అన్నారు. పట్టణ పరిధిలోని వేణుగోపాలపురం అంబేడ్కర్ బాలికల కళాశాల, పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాలయం రికార్డులను పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలు ఎలా రాస్తున్నారన్న విషయమై పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌ల ద్వారా బైజూస్ కంటెంట్‌ను చక్కగా వినియోగించుకోవాలని 8వ తరగతి విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పావనమూర్తి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉషారాణి, బి. చంద్రావతి ఉన్నారు.

‘జగనన్నతోనే భవిష్యత్’ను విజయవంతం చేయండి


బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

● నగర పంచాయతీ వైస్‌ఛైర్మన్ సముద్రపు రామారావు

నెల్లిమర్ల: మండలంలో శనివారం నుంచి ఈ నెల 20 వరకు నిర్వహించనున్న ‘ జగనన్నేతోనే భవిష్యత్ – మా నమ్మకం నువ్వే జగన్’ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు కృషి చేయాలని నగరపంచాయతీ వైస్ ఛైర్మన్ సముద్రపు రామారావు సూచించారు. జరజాపుపేట 1, 8 వార్డు సచివాలయాల పరిధిలోని వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి కుటుంబాన్నీ కలవాలని సూచించారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. సమావేశంలో కౌన్సిలర్ పాంచ్రంకి సత్యవతి, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, నగర పంచాయతీ కో ఆప్షన్ మెంబరు మాత సంధ్య, జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేశ్, సచివాలయ కన్వీనర్లు నల్లి శ్రీను, శివ, నారాయణమూర్తి, కనకల హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల అప్పగింత

విజయనగరం క్రైమ్: తెర్లాం మండలం సతివాడ గ్రామానికి చెందిన ఎ. చిన్నారావు కుటుంబ సభ్యులు బాలాజీ టెక్స్‌టైల్స్ మార్కెట్‌లో గురువారం పెండ్లి దుస్తులు కొనుగోలు చేశారు. అనంతరం కొత్తపేటకు చెందిన ఆటోలో వెళ్లిపోయారు. అయితే ఆటో దిగే సమయంలో దుస్తుల బ్యాగ్‌ను మరిచిపోయారు. కొద్దిసేపటి తర్వాత బ్యాగ్ మరిచిపోయిన విషయాన్ని గుర్తించి, వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా ఆటోను గుర్తించి దుస్తుల బ్యాగ్‌ను బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సైలు రామగణేష్, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

‘మిషన్ వాత్సల్య’తో ఆర్థిక చేయూత

విజయనగరం ఫోర్ట్: తల్లిదండ్రుల్లో ఒకరిని కోల్పోయి పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 18 సంవత్సరాల్లోపు విద్యార్థులకు మిషన్ వాత్సల్య పథకంతో ఆర్థిక చేయూత అందిస్తున్నట్లు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో ఎంపికైన విద్యార్థులకు నెలకు నాలుగు వేల రూపాయలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

‘వ్యాపార రంగంలో రాణించాలి’


సెలూన్ ట్రైనింగ్ అకాడమీని ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం రూరల్: కార్పొరేషన్ పరిధిలోని ఆర్‌టీసీ కాంప్లెక్స్ సమీపంలో సుక్రాస్ ఈవెంట్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ అకాడమీని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అకాడమీలో అందించే యూనిసెక్స్ సెలూన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, బొటిక్, శాశ్వత మేకప్, తదితర వివరాలను సుక్రాస్ ఎం.డి సుధాకృష్ణ అంపోలు డిప్యూటీ స్పీకర్‌కు వివరించారు. మహిళలు వ్యాపార రంగంలో రాణించాలని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ సతీమణి కోలగట్ల రమణి, వైఎస్సార్‌సీపీ నాయకులు, అంబటివలస ఉమామహేశ్వర కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వినియోగం తగ్గించండి..


రైతులకు సూచనలిస్తున్న అధికారులు

విజయనగరం రూరల్: రైతులు రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని ఏపీ సీఎస్ఎఫ్ (ప్రకృతి వ్యవసాయం) రీజనల్ శిక్షణా లీడ్ ప్రకాష్ సూచించారు. మండలంలోని గుంకలాంలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో రైతులకు బహుళ పంటల కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంతో భూమి సారవంతమై దిగుబడులు పెరుగుతాయన్నారు. అలాగే ఒకేసారి రెండు పంటలు సాగు చేయడం వల్ల రైతులకు ఆదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రీజనల్ శిక్షణ అధికారి హేమసుందర్, డీపీఎం ఆనందరావు, నీలిమ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

‘క్రాస్‌ప్రోగ్రాం’తో తాగునీటి సమస్యలకు చెక్


క్రాస్‌ప్రోగ్రాం వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సుధారాణి

● ఎంపీపీ అంబళ్ల సుధారాణి

నెల్లిమర్ల: క్రాస్‌ప్రోగ్రాంతో తాగునీటి సమస్యలకు చెక్ పెట్టనున్నట్లు ఎంపీపీ అంబళ్ల సుధారాణి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద క్రాస్‌ప్రోగ్రాం వాహనాన్ని సౌత్ సెంట్రల్ రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములనాయుడుతో కలిసి గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ప్రస్తుత వేసవిలో గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చేతి పంపులను బాగుచేస్తున్నట్లు తెలిపారు. పాడైన తాగునీటి వనరులను సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు దగ్గరుండి బాగు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి. గిరిబాల, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మహమ్మద్ హిదాయత్ పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు..


మాట్లాడుతున్న ఎంపీడీఓ రామారావు, తదితరులు

● ఎంపీడీఓ రామారావు

పూసపాటిరేగ : బాల్యవివాహాలతో ఎన్నో అనర్థాలు ఏర్పడతాయని ఎంపీడీఓ జి.రామారావు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల్యవివాహాల వల్ల బిడ్డలు అనారోగ్యంతో పుడతారన్నారు. గర్భం దాల్చిన వెంటనే గర్భిణులు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇమంది భాస్కరరావు, సీడీపీఓ ఎస్తేరురాణి, ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు, రెల్లివలస పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్తేరు రాణి, తదితరులు పాల్గొన్నారు.